# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12సోమవారం30 డిసెంబర్2024

Digital Edition




## సీఎం ఇంట్లో లింగం ఉంది.. తవ్వకాలు జరపాలి..

ప్రజా గొంతుక డెస్క్ గుడి-మసీదు వివాదంపై ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ యోగి ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. రాష్ట్రంలో చాలా చోట్ల తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ నివాసంలో శివలింగం ఉందని, అక్కడ కూడా తవ్వకాలు జరపాలన్నారు. ఆదివారం లక్నోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంభాల్ సహా పలు జిల్లాల్లో జరుగుతున్న తవ్వకాలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. "తవ్వకాలు జరుపుతున్నందున నాకొక విషయం గుర్తుకు వస్తోంది. ముఖ్యమంత్రి నివాసంలో వద్ద కూడా శివలింగం ఉండేది. అక్కడ కూడా తవ్వకాలు జరపాలి. మనమందరం అక్కడ తవ్వకాలకు సిద్ధం కావాలి." అని పేర్కొన్నారు.



## కన్హా శాంతివనాన్ని సందర్శించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వ పాఠశాలలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలుప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్హా శాంతివనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్‌ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఇలాంటి స్కిల్స్‌ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్‌ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎం రేవంత్‌రెడ్డికు వివరించారు.



## హైదరాబాద్లో మన్మోహన్ విగ్రహం?

ప్రజా గొంతుక డెస్క్ దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం హైదరాబాద్లో విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. రాష్ట్ర రాజధానిలోని ముఖ్యమైన జంక్షన్ వద్ద ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఈ నిర్ణయం మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన విశేష సేవలను గౌరవించేందుకు తీసుకున్నదిగా తెలుస్తోంది.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. మన్మోహన్ సింగ్ పేరిట ఓ పథకాన్ని కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఆర్థిక రంగంలో ఆయన చూపిన నాయకత్వాన్ని గుర్తుచేసేలా ఆ పథకం రూపొందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, ఆర్థిక సహాయం, సంక్షేమ రంగాల్లో మన్మోహన్ పేరుతో పథకాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నాయి. శాసనసభ ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థంగా చేపట్టబోయే ఈ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక గుర్తింపును కల్పించే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థను లిబరలైజేషన్ దిశగా నడిపించిన ప్రధాన కర్తవ్యం నిర్వహించారు. అతని పేరు మీద విగ్రహం ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గర్వంగా భావిస్తున్నారు. ఈ విగ్రహం రాష్ట్ర ప్రజలకు ఆయన సేవలను గుర్తు చేస్తుందని అధికారులు చెబుతున్నారు. విగ్రహం ఏర్పాటు, పథకానికి పేరుపెట్టడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వం ప్రజల్లో పాజిటివ్ అభిప్రాయాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ట్రై చేస్తుంది



## పడిపోయిన టమాటా రేటు

ప్రజా గొంతుక డెస్క్ రైతులను టమాట నిండా ముంచింది. తుఫాన్ వల్ల పడిన వర్షాలతో ఏపీలో టమాట పంట దిగుబడి తగ్గినా ధర పడిపోయింది. తిరుపతి జిల్లా మదన పల్లి మార్కెట్‌లో టమాట ధర పతనమైంది.మదనపల్లి తర్వాత టమోటా అత్యధికంగా పండించేది కర్నూలు జిల్లాలోనే. ఈ జిల్లాలో కిలో టమాట ధర ఐదు రూపాయల నుంచి 10 రూపాయలు పలుకుతుంది. ఈ ధర వల్ల రైతుల రవాణా చార్జీలకు కూడా సరిపోదు. చేసిన కష్టము పెట్టిన పెట్టుబడి వృథాగా పోయిందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. పత్తికొండ మార్కెట్లో కిలో టమోటా ఆదివారం ఐదు రూపాయలు పలికింది. ప్యాపిలి, ఆస్పరి, బనగానపల్లె, ఎమ్మిగనూరు, నంద్యాల మార్కెట్లలో వినియోగదారులు కిలో టమాటను 10 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కర్నూలు రైతు బజార్లో కిలో టమోటా పది రూపాయలుగా ఉంది. ఈ సీజన్‌లో టమాట పంట రైతులకు కంట కన్నీరు పెట్టిస్తుంది.వరంగల్ జిల్లాలోనూ టమాట ధర పతనమైంది. నెల క్రితం ఇక్కడ కిలో 150 రూపాయలు పలికిన ధర ఇప్పుడు 5 రూపాయలకు పడిపోయింది. దీంతో టమాటలను రోడ్లపై పారబోస్తున్నారు రైతులు. ఆరుగాలం శ్రమించి.. రూ.లక్షల ఖర్చు చేస్తే.. కనీసం కూలి కూడా గిట్టుబాటు కావడంలేదని వాపోతున్నారు. రవాణా ఛార్జీలు కూడా గిట్టుబాటు కావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమాటా ధరల హెచ్చుతగ్గులతో రైతన్నలలో ఆందోళన నెలకుంది.



## కవితకు గజమాలతో వెల్ కమ్

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ లిక్కర్ కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై బయటికి వచ్చిన తర్వాత మొదటిసారి కవిత నిజామాబాద్ జిల్లాకు ఆదివారం వచ్చారు.ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద పార్టీ పార్లమెంటరీ నాయకుడు కేఆర్ సురేశ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు భారీ గజమాలతో వెల్ కమ్ చెప్పారు. భారీ క్యాన్వాయ్ తో ఇందల్వాయి టోల్ ప్లాజా నుంచి డిచ్‌పల్లికి చేరుకున్న కవితకు అక్కడ పార్టీ నాయకులు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా కవిత నిజామాబాద్ లోని సుభాష్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు, బాజిరెడ్డి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ ఇంక నుంచి టీజీబీ

బ్యాంక్ మేనేజర్ కే.మహేందర్, ఈనెల 28 నుంచి 31 వరకు బ్యాంకు సేవలు బంద్ ,

కంగ్టి, డిసెంబర్ 26, ప్రజా గొంతుక న్యూస్



వన్ స్టేట్ వన్ ఆర్ఆర్బీ లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనుందని బ్యాంక్ మేనేజర్ కే. మహేందర్ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 జనవరి 1వ తేదీ నుంచి ఏపీజీవీబీ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్గా మారనుందని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈనెల 28 నుంచి 31 వరకు ఏపీజీవీబీ బ్యాంకు సేవలు నిలిచి పోనున్నాయని తెలిపారు. బ్యాంకు పేరు మారుతున్నందున ఖాతాదారుల బ్యాంకు పాస్‌బుక్కు ఏటీఎం కార్డులు మార్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. జనవరి నుంచి అందించే సేవలలో మార్చాల్సినవి యాథా విధిగా మారుతాయన్నారు. బ్యాంకు ఖాతా నంబర్ మాత్రం అదే కొనసాగుతుందన్నారు. ఫోన్ పే, గూగుల్ పే, కస్టమర్ సర్వీస్ పాయింట్ మార్పు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే దానికి సంబంధించిన మార్పులు జరిగి యాప్ ద్వారా అప్‌డేట్ అవుతుందన్నారు. నెట్ బ్యాంకింగ్ సేవలు మాత్రం యధావిధిగా కొనసాగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు

# తెలంగాణ ప్రీమియర్ ప్రీమియం లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు,పిస్తా హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్ వారు తమ సమస్యలను గత పదేళ్లలో గతపాలకుల చేతిలో జరిగిన అన్యాయాలకు నిరసన వ్యక్త పరిచే వేదికగా జరుగుతున్న "తెలంగాణ ప్రీమియర్ ప్రేమియం లీగ్ సీసన్ -2" క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.ప్రభుత్వం అధ్యాపకుల పట్ల గడిచిన ప్రభుత్వం చేసిన అన్యాయంపై నిరసన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33జిల్లాల్లో నుంచి జిల్లాకు కనీసం రెండు జట్లుగా ఏర్పడి మొదటి కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదలుకుని హైదరాబాద్,వరంగల్ జిల్లాల మీదుగా సాగుతుంది.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం అధ్యాపకులకు ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ఒక్కొక్కటిగా నెరవేర్చడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.317జీవో ద్వారా ఇబ్బందులు ఉన్న వారికీ ఉపషమనం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం తెలంగాణ పునఃనిర్మాణంలో భాగంగా రోజుకు 18గంటలు నిర్విరామ కృషి చేస్తున్నారని,అప్పుల ఊబీలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని చక్కదిద్దుతు ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఉద్యోగుల సమస్యల పరిష్కరంలో ఇప్పటికే కార్యాచరణ జరుగుతుందని తెలిపారు.పదేళ్లలో చేసిన ఏక పక్ష నిర్ణయాల వలన రాష్ట్రం దివాళా తీసిందని వడ్డీలు కడుతున్నామని అన్నారు.గడిచిన ఏడాది కాలంలో వరంగల్ జిల్లాకు గతంలో లేని నిధులను,అభివృద్ధి పనులను చేస్తున్నామని తెలిపారు.టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.అనంతరం నయీమ్ నగర్ ప్రధాన రహదారి వెంట నూతనంగా ఏర్పాటు చేసిన పిస్త హౌస్ బేకరీ ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వాలాన చేసి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ స్టాలిన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,నాయిని లక్ష్మా రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్,రాష్ట్ర యువజన నాయకులు పల్లె రాహుల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర మహేందర్ మరియు స్థానిక నాయకులు,క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి అధికారులసూచనలు పాటించాలి పులులు సంచరిస్తున్న ప్రదేశంలో పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 29 నర్సంపేట



పులుల సంచారంపై ఆందోళనలో ప్రజలు వ్యవసాయ పనులకు దూరంగా రైతులు ,రైతు కూలీలుపులుల సంచారంపై స్పష్టమైన సమాచారంతో ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా అధికారులకు సూచించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లోని గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం మరియు నల్లబెల్లి మండలాలలో వివిధ గ్రామాలలో కన్నరావుపేట రుద్రగూడెం కొండయ్య పల్లి నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట జంగలపల్లి తండా ఇప్పల తండా గ్రామాలలో , ఖానపుర్ మండలంలో,డబ్బీర్ పేట,కీర్యతండ గ్రామాలలో పులి సంచారిస్తున్నాట్టుగా ఫారెస్ట్ అధికారులు పులుల అడుగులను గుర్తించి, నిర్ధారించినారుపులుల సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి బయటకు వెళ్లలేక రైతులు రైతు కూలీలు ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారు, గ్రామ ల పొలిమేరలలో పరిసర ప్రాంతాలలో పులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు తమ యొక్క పశువులకు మరియు వారి యొక్క ప్రాణాలకు ముప్పు ఉన్నట్లుగా బయపడుతున్నారు.స్థానిక నాయకులతో కలిసి నేడు పులులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రాగూడెం,పెద్దతండ మరియు పలిగేనా బొడులో తిరుగుతూ, గ్రామ ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు .అనంతరం ఎఫ్ ఆర్ వో మరియు ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి,గూగుల్ మ్యాప్,డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సూచించారుఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ గణేష్ గుప్తా

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల గణేష్ గుప్తా హాజరై, పాత సంవత్సరంలోని అనుభవాలను గుర్తు చేస్తూ, కొత్త సంవత్సరంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.క్యాలెండర్ ఆవిష్కరణ,పట్టణ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ నేతృత్వంలో 2025 క్యాలెండర్,ఆవిష్కరించబడింది.అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులంతా ఐక్యంగా అభివృద్ధి దిశగా నడవాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలు,పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని, సమాజానికి సేవ చేసే దిశగా ముందుండాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:అధ్యక్షుడు: బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు: నూకం మురళి ముదిరాజ్,సభ్యులు: మాలి రాము ముదిరాజ్, కొంద్రముని శ్రీశైలం ముదిరాజ్, నిమ్మ వేద వ్యాస్ ముదిరాజ్, బొబ్బిలి దీపక్ ముదిరాజ్, పంతులు శశికాంత్ ముదిరాజ్, సారుగుల్ల చందు ముదిరాజ్, పిట్టల మహేష్ ముదిరాజ్, పూలపల్లి శేఖర్ ముదిరాజ్, బైరమణి శ్యామ్ ముదిరాజ్, మేకల లక్ష్మణ్ ముదిరాజ్, పూలపల్లి సిద్ధులు ముదిరాజ్, క్యాతరమౌని, తిరుపతయ్య ముదిరాజ్, కొంద్రముని దర్శన్ ముదిరాజ్, ఆవుల ఆకాష్ ముదిరాజ్, బొబ్బిలి జైచంద్ర ముదిరాజ్.సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, 2025 సంవత్సరానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కట్టుబాటుగా నిలవాలని తీర్మానించారు. ఐక్యత, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని అందరూ ఏకమై నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, 2025 సంవత్సరానికి సంఘం సభ్యులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

వలిగొండ డిసెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి



సుశృత గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని. సంఘము వలిగొండ మండల్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు దేగల అంజయ్య యాదవ్ అన్నారు ఆయన.మాట్లాడుతూ నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేకమై ధనిక పేద అని చూడకుండా డబ్బులు. ఇచ్చిన ఇయకున్నా కుటుంబ సభ్యుల లెక్క వారి ఆరోగ్య విషయంలో రాత్రి లేదు పగలు లేదు డోర్ కొట్టుతే చాలు వెంటనే లేచి ప్రతమ చికిత్స అందించే గ్రామీణ వైద్యుల కొందరికి ఇప్పటికి కూడా స్వంత ఇండ్లు లేక కిరాయి ఇంట్లో వుంటూ భార్య పిల్లలను పోషించుకుంటూ జీవనము సాగిస్తున్న గ్రామీణ వైద్యులకు మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇల్లు కట్టుకోవడానికి స్థలము లేకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర రాజానర్సింహా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని ప్రభుత్వ స్థలాలు ఉంటే ఇప్పించాలని కోరారు గ్రామీణ వైద్యులని కడుపుల పెట్టుకొని చూసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

# శంషాబాద్ టౌన్ ముదిరాజ్ బంధువుల, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి ఉప సభాపతి డా బండా ప్రకాష్ ముదిరాజ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



బంజారాహిల్స్, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదివారం ఉదయం వారి నివాసంలో శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం 2025 పెద్దమ్మతల్లి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం శంషాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది.బండ ప్రకాష్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "ముదిరాజ్ బంధుమిత్రులు రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు పోతూ, యువతను పిలిచి, సేవా దృక్పథంతో సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాను. ముదిరాజ్ బిడ్డలు ప్రపంచంలో వెలుగొందాలని నా ఆశ."ముదిరాజ్ సంఘం మునిసిపల్ టౌన్ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ముదిరాజ్ సంఘం నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నందుకు చాలా సంతోషం. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రాజకీయంగా కూడా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. యువత చెడు మార్గంలో నడవకూడదని, కొత్త సంవత్సరంలో మంచి అనుభూతితో ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు సాగాలని" అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఉపాధ్యక్షులు: నూకం మురళి ముదిరాజ్,కమిటీ సభ్యులు..మాలి రాము ముదిరాజ్,కొంద్రముని శ్రీశైలం ముదిరాజ్,నిమ్మ వేద వ్యాస్ ముదిరాజ్,బొబ్బిలి దీపక్ ముదిరాజ్,పంతులు శశికాంత్ ముదిరాజ్,సారుగుల్ల చందు ముదిరాజ్,పిట్టల మహేష్ ముదిరాజ్,పూలపల్లి శేఖర్ ముదిరాజ్,బైరమణి శ్యామ్ ముదిరాజ్,మేకల లక్ష్మణ్ ముదిరాజ్,పూలపల్లి సిద్ధులు ముదిరాజ్,క్యాతరమౌని తిరుపతయ్య ముదిరాజ్,కొంద్రముని దర్శన్ ముదిరాజ్,ఆవుల ఆకాష్ ముదిరాజ్,బొబ్బిలి జైచంద్ర ముదిరాజ్,ఈ కార్యక్రమం ముగిసిన తరువాత, ముదిరాజ్ సంఘం సభ్యులు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారికి వారి మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. వారు ఈ కార్యక్రమం సంఘానికి మరింత బలం చేకూర్చిందని అభిప్రాయపడ్డారు.

# డప్పు కళాకారులు డబ్బు చప్పులతో ఆయన ఘన స్వాగతం

అంబేద్కర్ దృక్పథం సామాజిక న్యాయం - డప్పోల్ల రమేష్,ప్రముఖ కవి,రచయిత రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ప్రజా గొంతుక న్యూస్




నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో తడ్కల్ క్లస్టర్ కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరుపతలపెట్టిన 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని' ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 'వెయ్యి గొంతులు -లక్ష డప్పులు' కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల్ల రమేష్ మాదిగ,ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వివిధ గ్రామాల డప్పు కళాకారులు డప్పు సప్పులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డప్పోల్ల రమేష్ మాట్లాడుతూ..రిజర్వేషన్ల వర్గీకరణే దళితుల ఐక్యతకు మార్గం వేస్తుందన్నారు.వర్గీకరణ లేని ఐక్యత అసాధ్యం అని అన్నారు.గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు.వెయ్యి మంది కళాకారులు లక్ష మంది డప్పు కళాకారులు ఫిబ్రవరి 3న హైదరాబాద్ నడిఒడ్డులో మహాకళా ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు.ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి డప్పు భుజాన వేసుకొని వచ్చి మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు.ప్రముఖ కవి అమృత్ బండారి,నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్ మాదిగ,జర్నలిస్టు ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ,సంగారెడ్డి జిల్లా కళానాయకుడు సంఘల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ,గౌడ్ గామా మాణిక్ మాదిగ,తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి యాదయ్య, సహాయ కార్యదర్శి చిలుకా గంగారాం,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల సాయిలు,యం.శ్రీను, ఉపాధ్యక్షులు,ఎర్రోళ్ల రాజు,యం. అనూక్,వివిధ గ్రామాల డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేశారు.



# శ్రీనివాస కళ్యాణ వేడుకలో నీలిమ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

శనివారం రోజు హనుమకొండ వాస్తవ్యులు డా.రఘు సునీత దంపతులు స్వగృహంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమని శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి. లోకాకళ్యాణం కోసం నిర్వహించిన కళ్యాణ వేడుకలో ప్రజలందరు అష్టైశ్వర్యాలతో ఉండాలని నీలిమ రెడ్డి కోరుకున్నారు.



# అయ్యప్ప స్వామి విగ్రహాన్ని బాహుకరించిన జక్క జంగారెడ్డి శోభ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ అయ్యప్ప సేవాసమితికి ఆదివారం రోజున జక్క జంగారెడ్డి శోభ దంపతులు అయ్యప్పస్వామి విగ్రహాన్ని బహుకరించారని అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు గట్టు మల్లేష్ గురుస్వామి తెలియజేశారు.వారి కి వారి కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని అయ్యప్ప కృప వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులునల్లెంకి శ్రీనివాస్ గురు స్వామిగౌరవ అధ్యక్షులుకలకొండ శ్రీను గురుస్వామి కోశాధికారి కామిశెట్టి సాయికుమార్ స్వామి సభ్యులు బద్దం మహేందర్ రెడ్డి నందగిరి వెంకటేష్ స్వామినూనె శేఖర్ నూనె లింగస్వామి నూనె నవీన్ సిలివేలు సాయికుమార్ గునుగోని శ్రీశైలం కామిశెట్టి సంతోష్ కుమార్ గట్టు కార్తికేయ కలకొండ సాయికుమార్ గుణగోని మహేష్ నవీన్ స్వామి మాల సింహాద్రి రాకేశ్ స్వామిపాండు స్వామివలిగొండ లింగస్వామి గందగూడెం చింటూ.కంశెట్టి అభిలాష్ గుండబోయిన రవిమరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కూతుర్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ కుమార్తె కు కాలికి చిన్న సర్జరీ జరుగగా ఈ రోజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్

# ముక్కోటి ఏకాదశి కి ముస్తాబౌతున్న ఆదిమహా విష్ణువు దేవాలయం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహా విష్ణువు దేవాలయంలో ముక్కోటి ఏకాదశి స్వామి వారి కల్యాణ కార్యక్రమం సందర్భంగా దేవాలయంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గణేష్ గుడికి,రాజగోపురానికి మరియు హనుమాన్ గుడికి, గుడి ప్రాంగణం మొత్తం ఎంతో సుందరీకరణగా ఎంతో చూడ ముచ్చటగా తీర్చి దిద్దుతున్నారు. ఎంతో శ్రమ కోర్చి దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి వారితో పాటు దేవాలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నారు.. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తరం ద్వార దర్శనం,స్వామివారు కల్యాణ కార్యక్రమం అంగరంగా వైభావంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని దేవాయలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కాబట్టి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అయన అన్నారు.అయన మాట్లాడుతూ తెలంగాణ లో ఏకైక విష్ణువు దేవాలయం ఇక్కడే ఉన్నదని అయన అన్నారు.ఈ యొక్క దేవాలయం అతి ప్రాచీనమైనదని, చాలా విశిష్ట మైనదని అన్నారు.దశవతారాలతో కూడిన ఏకైక విష్ణువు అవతారం ఇక్కడనే ఉన్నదని పేర్కొన్నారు.




# హంగామా వద్దు.. హడావుడి ఉండొద్దు..!

మద్యం, డీజేలపై నిషేధం దొరికితే కేసులు, జరిమానాలు న్యూఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు కుల్కచర్ల ఎస్ఐ. అవినాష్ రెడ్డి.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలకు నూతన సంవత్సరం పేరుతో చేసే హంగామాలో ఎవ్వరు కూడా హడావుడి చేయరాదని,మద్యం తాగడం,డీజేలు పెట్టడం చేస్తే కేసులు,జరిమానాలు తప్పవని స్థానిక ఎస్ఐ.అవినాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు. ప్రతి యేడాది మాదిరిగానే డిసెంబర్ 31, జనవరి 1 సంబరాలకు ప్రజలు, యువత సిద్ధమవుతున్న నేపథ్యంలో పోలీసుల ఆంక్షలను ప్రజలకు వెల్లడించారు.కుల్కచర్ల, చౌడాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలలో డీజేలకు అనుమతులు నిషేధించడం జరిగిందన్నారు.ఎవ్వరు కూడా న్యూఇయర్ డీజేలు పెట్టరాదన్నారు.గుంపులు, గుంపులుగా వేడుకలు జరుపుకోరాదన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.ఈ రెండు రోజులు ఎక్కడికక్కడ ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. మద్యం తాగి రోడ్లమీదకు వస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ నిబంధనలు అతిక్రమించి డీజేలు పెట్టినా,మద్యం సేవించి పట్టుబడినా ఎవ్వరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎవరికి వారు వారి వారి ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

# ఉద్యమకారుల ఆశలు చిగురించేనా?

ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరేనా? ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి
భువనగిరి డిసెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరేది ఎప్పుడో.అని ఉద్యమకారుల ఆశలు అడియాసలేనా అని అనేకమంది ఉద్యమకారులు ఇప్పటికే చనిపోయారని మరికొంతమంది రోడ్డుమీది అడ్డా కూలీలుగా బ్రతుకుతున్నారని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని సాధించడం అంటే త్యాగాలు చేసిన ఉద్యమకారులను మరిచిపోవడం దుర్మార్గమని ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదని మరి అలాంటప్పుడు ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తించలేదని ఓడించామని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరుస్తామని చెప్పడంతో ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో భాగస్వాములమైన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఆయన అన్నారు



# సిపిఐ శతజయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసిన తాండూర్ మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

తాండూరు మండలంలో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పురస్కరించుకొని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ ఆధ్వర్యంలో ఐబి లో ఆంధ్ర బ్యాంకు నుండి ర్యాలీగా బయలుదేరి జెండా ఆవిష్కరించి భగత్ సింగ్ భవన్లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ కాసిపేట మండల కార్యదర్శి దాగం మల్లేష్ బెల్లంపల్లి రూరల్ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ తాండూరు మండల ఎక్స్ ఎంపీపీ కామర మల్లయ్య గోలేటి ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ బయ్య మొగిలి మాదారం తాండూర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసాల నాగరాజు టౌన్ సెక్రటరీ పట్టి శంకర్ తాండూర్ సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ తాండూర్ సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్ మహిళా సంఘం నాయకురాలు పుట్ట భీమక్క దాసరి లక్ష్మి పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 20 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జన్ను చిన్న తండ్రి జన్ను మూర్తి ఇటీవల మరణించగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.

# నర్సంపేటలో పులి ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు నర్సంపేట మండల ప్రజలకు పలు సూచనలు చేసిన సిఐ రమణమూర్తి



ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 29 నర్సంపేట

గత మూడు మూడు రోజులుగా నల్లబెల్లి మండలం కేంద్రంలో పులి అడుగు ముద్ర లు లబ్ధమైన సంగతి తెలిసిందే తాజాగా పులి ఆనవాళ్లు నర్సంపేట మండలంలో అధికారం గుర్తించడం చర్చగా మారింది ఆదివారం ఉదయం నర్సంపేట మండలంలో రాజంపేట శివారు జంగాలపల్లి తండా సమీపంలోని పంట పొలాల్లో పులి అడుగులు ఉన్నట్లు గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు అవి పులి అడుగు ముద్ర లే అని ఖరారు చేసినట్లు తెలిపారు ఇన్నిపెద్దంలో నర్సంపేట మండల ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు మండలంలో పులి తిరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సాయంత్రం నాలుగు గంటల లోపు పొలాల్లోకి వెళ్లిన అందరూ ఇండ్లలకు చేరుకోవాలన్నారు ఒంటరిగా పొలాలకు వెళ్లకుండా సమూహంగా వెళ్లాలన్నారు పశువుల మేకల కాపుల దారులు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట సీఐ రమణమూర్తి హెచ్చరికలు జారీ చేశారు



# నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ మన్మధ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రంలో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ని ఆవిష్కరించిన చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ మరియు ఎస్ఐ యాదగిరి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను గోశిక వినయ్ కుమార్, ఖదీర్, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 29 :




మెదక్ జిల్లా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ ఆదివారం రోజున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.అలాగే మెదక్ జిల్లా అవగాహనపై సదస్సు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మనకెంతో మనకంత నినాదంపై బీసీల వాటకై మేమెంతో మాకంత నినాదంపై చర్చించడం జరిగింది. నిరంతరం శ్రమిస్తున్నటువంటి బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. మరియు హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్,ఉద్యమ నాయకుడు నల్గొండ జిల్లా వట్టి జానన్న, మెదక్ జిల్లా నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగలి స్వామి,కౌడిపల్లి మండల అధ్యక్షులు కృష్ణ కొల్చారం మండల అధ్యక్షులు చిలిపిచేడ్ మండల్ అధ్యక్షులు మరియు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది.



# ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా బెళిదే నాగేశ్వర్ ఎన్నిక

వలిగొండ డిసెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా బెలిదే నాగేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ హాల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గాన్ని కి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వలిగొండ మండల నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జగం సంతోష్ జిల్లా కోశాధికారి నోముల నవీన్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చీకటిమల్ల వీణ తదితరులు పాల్గొన్నారు



# మానవత్వాన్ని చాటుకున్న జాంబవ మహా సేన

ఆర్థిక సహాయం అందజేత.నీర్నేముల.
భువనగిరి డిసెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా.రామన్నపేట మండలంలోని.నీర్నేముల. గ్రామంలో ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన నోముల లింగయ్య మరియు నోముల స్వామి కుటుంబాలకు ఒక్కొక్కరికి 13,900 ఆర్థిక సహాయాన్ని చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలబడి మేమున్నామని మానవత్వాన్ని చాటుకొని ఆర్థిక సహాయం అందజేసిన. జాంబవ మహాసేన ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, తిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, వంశీ, కృష్ణ, పర్వతాలు, విష్ణు, నరసింహ, భీమ లింగయ్య, మల్లేష్, చిరంజీవి, చింటూ తదితరులు. పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజా మహోత్సవం....పాల్గొన్న గంగాపురం కావ్యా కిషన్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ తిమ్మాపూర్ గ్రామంలో రుద్రపాల రాము ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, బిజెపి సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి, బిక్షపతి, రాజేందర్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్ బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహా విష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



నారాయణపురం మండలం మల్లారెడ్డి గూడెం గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు మరియు కార్యకర్తలు.

# హోరాహోరి పోరులో రామకృష్ణాపూర్ పోలీస్ క్రికెట్ జట్టు. విజయం

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్





పట్టణంలో ఆదివారం ఠాగూర్ స్టేడియ%శీ% లో టెన్ టెన్ నిర్ణీత ఓవర్ల క్రికెట్ మ్యాచ్ ఠాగూర్ మైదానం క్రీడాకారులు (ఎక్స్ జట్టుగా) ఏర్పడి రామకృష్ణాపూర్ పోలీసుల జట్టు తో క్రికెట్ మ్యాచ్ లో తలపడినారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణిత 10 ఓవర్లలో 78 పరుగులు చేయగా, 79 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఎక్స్ జట్టు విజయతీరాల రాక వచ్చినప్పటికీ , తుదికంత 77 పరుగులు మాత్రమే చేసి ఓటమిని చవిచూసింది. క్రీడాకారులని ఎస్సై రాజశేఖర్ అభినందించారు.



# శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజా, ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 25 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండలంలోని పెండ్యాల గ్రామం, హనుమాన్ దేవాలయం దగ్గర జరిపిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి" కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డికి స్వాములు స్వాగతం పలికి ఆ హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి షాలువ,మెమోంటోతో సత్కరించారు.సబితమ్మ మాట్లాడుతూ : - అయ్యప్పస్వామిలు మండలం రోజులు దీక్షలో నియమనిష్ఠలతో ఉండి మాలదరణలో ఉన్న రోజులను పండగల జరుపుకునే మీకు,అలాగే మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఆ అయ్యప్ప కృపాకటాక్షాలతో సుఖశాంతులతో వర్ధిల్లేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన కాకతీయ ఆటో యూనియన్

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 29

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పరమేశ్వర్ ను ఆదివారం కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు మారపెల్లి కట్టయ్య ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిసి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనియన్ ఉపాధ్యక్షుడు దైనంపెల్లి నాగరాజు,నాయకులు బూర సంతోష్, సురేష్, భద్రయ్య, శ్రీకాంత్, సర్వర్, సాయి పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చౌటుప్పల్ కార్యవర్గ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





పిఎసిఎస్ చౌటుప్పల్ యొక్క కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశంలో సంఘ వ్యాపార లావాదేవీలు సంఘ వరి ధాన్యం కొనుగోలు వివరాలు సంఘ కార్యదర్శి చదివి వినిపించగా ఆమోదించారు. అనంతరం సంఘ గోదాము పైన సంఘ సొంత నిధులతో రైతు సమావేశ మందిరం సంఘ ఆఫీస్ కార్యాలయం నిర్మించాలని కార్యవర్గ సమావేశం సభ్యులు తీర్మానం చేసినారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1,37,23 క్వింటల దాన్యం 1486 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని అట్టి రైతులకు రూపాయలు ఆన్లైన్ ద్వారా వారి ఖాతాలకు జమ చేయడం జరిగినదని తెలిపినారు.సంఘంలో రైతులకు కావలసిన అన్ని రకాల రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ యొక్క సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య డైరెక్టర్లు గుండెబోయిన రూపం మల్లయ్య దూర్క కృష్ణ పబ్బతి వెంకటేశం దొడ్డి శ్రీశైలం దుబ్బాక శశిధర్ రెడ్డి బాతరాజు సాయిలు పానుగోతు సూర డౌది బాలరాజు సంఘ కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన సీ.ఎఫ్.ఓ. ఆంజనేయులు గారు.

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-29-12-2024

శ్రీనిధి కో-ఆపరేటివ్ సొసైటీ నారాయణపేట బ్రాంచ్ లో పొదుపు చేస్తున్నటువంటి ఉట్కూర్ మండలం, నిడుగుర్తి గ్రామానికి చెందిన నాయిని అంజయ్య గారు అనారోగ్య కారణంగా 28-12-2024 న మృతి చెందారు. శ్రీనిధి సొసైటీ సామాజిక సేవలో భాగంగా సాధారణ భీమా కింద శ్రీనిధి సొసైటీ ప్రెసిడెంట్ యస్. నాగలక్ష్మి గారు మృతిని యొక్క నామిని అయినటువంటి కుమారుడు అరుణ్ కుమార్ గారికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం ని 29-12-2024 న శ్రీనిధి సొసైటీ %జఖీూ% ఆంజనేయులు గారు, నారాయణపేట బ్రాంచ్ ఇంచార్జ్ ఆనంద్ కుమార్, మార్కెటింగ్ %వఇఎఈఅజవ% లింగప్ప మరియు మార్కెటింగ్ ఆఫీసర్ షబానా బేగం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది



# గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న బడికల శంకరమ్మలి

ప్రపంచ శాంతి దూత ప్రొఫెసర్ మధు క్రిషన్ చే ప్రదానం
ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 29 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం )అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం రాజమహేంద్రవరంలోని హోటల్ రివర్ బే నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత ది అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగా చేస్తున్నా రోగుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను శ్రద్ధను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మెడికల్ బడికల శంకరమ్మకు గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు 2024 అంతర్జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, విద్యా వేత్త డా. మహాలక్ష్మి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సముద్రాల ఆనంద్ నియామకం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా తాండూర్ ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని సుప్రీం కోర్టు ప్రకటించిన తీర్పుకు అనుగుణంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య ఆదేశాల మేరకు తాండూరు మండల ఇంచార్జ్ ఆయిల్ల గణేష్ మాదిగ ఆధ్వర్యంలో తాండూర్ మండల మాజీ అధ్యక్షులు కాసిపేట కృష్ణ అధ్యక్షతన జరిగిన మాదారం పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా సముద్రాల ఆనంద్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీలో గుండేటి రామచందర్ ఆసంపల్లి శ్రీనివాస్ దాసరి బానయ్య రుద్రారపు శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క సమావేశంలో తాండూర్ మండల గౌరవాధ్యక్షులు కుసనపల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు ఓరుగంటి సుభాకర్ కమలాకర్ రాయలింగు పాల్గొనడం జరిగింది ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 3 న జరగబోయే లక్ష డప్పులు వేల గుంతికలతో జరగబోయే భారీ ప్రదర్శనలో మాదిగ మాదిగ ఉపకులాలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేశారు

## కామ్రేడ్ తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ పోటీలు పోస్టర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాగొంతుక)




ఎ ఐ ఎఫ్ డి ఎస్ (%ూ×ఫీణూ%) గ్రేటర్ హైదరాబాద్ కమిటి ఆధ్వర్యంలో జనవరి 6,7 తేదీలలో ఉదయం: 8 గం॥ నుండి సాయత్రం:6 గం లకు అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తారని కన్వీనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎ ఐ ఎఫ్ డి ఎస్ గ్రేటర్ కమిటి ఆధ్వర్యంలో కా॥ శ్రీకాంత్, కా॥అరుణ్ నాయకత్వం రాష్ట్ర అధ్యక్షులు కా॥ పల్లె మురళి లు ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6,7, తేదీలలో పీజేఆర్ స్టేడియం లో జరిగే ఆటలపోటీలను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సామాజిక సేవలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : జగదీశ్వర్ గౌడ్


శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజాగొంతుక) :




సామాజిక సేవలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లపుడు ముందుంటుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఆదివారం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ను జగదీశ్వర్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ జగదీశ్వర్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు.చలివేంద్రం,మెడికల్ క్యాంప్స్,ఉచిత పుస్తకాల పంపిణీ,గిఫ్ట్ ఆర్టికల్స్ ఫర్ డిసేబుల్డ్ చిల్డ్రన్,వృద్ధులకి ఆహారం పంపిణీ,బెడ్ షీట్స్ డిస్ట్రిబ్యూషన్,అనాథ పిల్లలకు ఉచిత భోజనం మరియు పుస్తకాలు పంపిణీ,ఉచిత మందుల పంపిణీ,పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు,టీమ్ యలమంచి సభ్యులు,నియోజకవర్గ నాయకులు , నాయకులు,మియాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాంద్ర రాంచందర్,పద్మిని,సత్యారెడ్డి, విజయ్, వినోద్,కామినేని శ్రీనివాస్, నాని,శివ,సింహాచలం,గురువులు,సుబ్బరాయుడు, చిరంజీవి,బాల మురళి, శేషు,శ్రీరాములు, వీజేఆర్ సుబ్బారెడ్డి,డి రమణ,నాగరాజు, నాయుడు, సుబ్బారెడ్డి, శ్రీకాంత్,పవన్,వంశీ, ప్రవీణ్, చారి, సాయి, నవీన్,శేఖర్, వినోద్, శ్రీకాంత్ చౌదరి,కృష్ణ రెడ్డి, చిరంజీవి, వరుణ్,శ్రేయాస్, వెంకట్రావు,కేఎల్ నాయుడు,మధు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జగదీశ్వర్ గౌడ్


శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాగొంతుక) :




శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ మదీనగూడ కు చెందిన జోసెఫ్ కుమార్తె కీర్తన హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.1.20 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబాలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు షేక్ బాజీ,ముస్తఫా, భిక్షపతి,రత్నాళ్ రెడ్డి,కృష్ణ,విష్ణు తదితరలు పాల్గొన్నారు.

## కనబడుటలేదు

మంద చంద్రయ్య గొల్లూర్ గ్రామ నివాసి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 29 చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య 70 సంవత్సరాలు శనివారం ఉదయం ఏడు గంటల సమయం నుండి కనబడటం లేదు ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమానం ఇవ్వబడును ఫోన్ నెంబర్లు:-9912806078, 9912763434, 9848232485 ఈ నెంబర్లకి సంప్రదించవలసినదిగా కోరుతున్నాం....

## యువత స్వశక్తితో ఎదగాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదిగే దిశగా ఆలోచన మారాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 45 వార్డులో నిర్వాహకులు చెరుకుపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత నవత ట్రాన్స్ పోర్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన బాలాజీ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ప్రారంభించి మాట్లాడారు. యువతతో పాటు చదువుకున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల వైపు మొగ్గు చూపాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీ తో మంచి క్వాలిటీతో మీకు ఫ్లెక్సీలు డిజైన్ చేసి సమయానికి అందిస్తారని అన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫ్లెక్సీ షాపు 24 గంటలు అందుబాటులో ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన నిర్వహకుల కు అన్ని లాభాలు చేకూరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకు రేణుక, ఇస్మాయిల్, రవ్వ రాంబాబు, ప్రజాపతి బు, రేణుక, ఉపేందర్, అనిల్, శశి కుమార్, సైదులు, శంకర్, గణేష్,

## క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలకు 30 వేలు విరాళం

లింగాలఘణపురం/ప్రజాగొంతుకన్యూస్



మండలంలోని వడ్డిచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలకు వడ్డిచర్ల క్రికెట్ టీం మేనేజ్మెంట్ కోరిక మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల జడ్పీటిసి కంటెస్టెడ్ పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం 30 వేల రూపాయలు విరాళం అందించి యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానుగంటి సందీప్,కొంగరి స్వామి,గండి కుమార్,గండి కార్తీక్,గండి నరేష్,చిలుక నరేష్,కాసాని అజయ్,మేకపోతుల అనిల్ తదితరులున్నారు.

## సేవ రత్న అవార్డు గ్రహీత రఘునాథ్ యాదవ్ ను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ప్రజా గొంతుక /, రంగా రెడ్డి జిల్లా బ్యూరో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నదిగూడ రఘునాథ్ యాదవ్ సేవ రత్న అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన సందర్భంగా, ఆయనను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి స్వగృహంలో సన్మానించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ చేసిన సేవలను మెచ్చుకుంటూ, ఆయన నిస్వార్థ సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని నవీన్ రెడ్డి అన్నారు.రఘునాథ్ యాదవ్ సేవలు, సమాజానికి అందించిన నిస్వార్థమైన దోహదాన్ని ప్రశంసిస్తూ, ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.కొండారెడ్డి పల్లి శేఖర్ పంతులు,లింగందన నాగిళ్ల వెంకటేష్,ఎన్ సంతోష్ యాదవ్,రాఘవేందర్ యాదవ్,మల్లేష్, తదితరులు.ఈ కార్యక్రమం రఘునాథ్ యాదవ్ జీవితంలో మరింత ప్రత్యేకతను చేర్చడంతో పాటు, సమాజానికి ప్రేరణగా నిలిచింది.

## నూతన బస్సులను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే

ప్రజాగొంతుక,చౌడాపూర్:




ఆదివారం రోజున పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో నాల్గు నూతన బస్సులను డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ....ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం,సుఖమయం అని అన్నారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.పరిగి-మహబూబ్నగర్, పరిగి-నవాబ్ పెట్ కి నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,కుల్కచర్ల ఏఎంసి చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి,నరేందర్,రామారావు,నీళ్య నాయక్ వీర్ల వాగు తండ మాజీ సర్పంచ్ రాజు,మందిపాల్ యువ నాయకుడు శివశంకర్,చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్,వీరాపురం మాజీ సర్పంచ్ అనంతరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కొత్తపల్లి మన్యం తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఏ జె ఆర్ ఫౌండేషన్.

వలిగొండ డిసెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ భర్త నీలం బాబురావు మృతి చెందడం జరిగింది వార్త తెలియగానే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వెంటనే తన టీమును పంపించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు.అందజేయడం జరిగింది వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నీలం లలిత.ఏజేఆర్ టీం సభ్యులు సాయి. గ్రామ నాయకులు పుల్లగూర్ల లింగారెడ్డి.ఎర్ర మత్స్యగిరి నీలం సుమన్ వల్లమళ్ల నరసింహ ఎర్ర బిక్షపతి సంగిశెట్టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



## గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 29 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికింద్లపూర్ గ్రామంలో గ్రామ దేవతల బోనాల ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కొలువైన బంగారమ్మ, దుర్గమ్మ, మహంకాళి, పోచమ్మ ఆలయాలలో పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు బోనాలు సమర్పించారు. తాజా మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించగా నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఉత్సవాలకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 29 నర్సంపేట



బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్ ముందు మహా ధర్నా (బస్ బస్టాండ్ నిర్మాణ నిర్లక్ష్యం పై) కార్యక్రమాని విజయవంతం చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ కు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు మరియు బూత్ నుండి కనీసం 5 మంది తగ్గకుండా కార్యక్రమానికి హాజరై ధర్నా ను విజయవంతం చేయవలిసిందిగా బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు

## టీటీడీ ఛైర్మెన్ బి ఆర్ నాయుడు ను మర్యాదపూర్వక లిసిన శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఇటీవల టీవీ 5 ఛైర్మెన్ బిఆర్ నాయుడు టీటీడీ ఛైర్మెన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ బిఆర్ నాయుడు గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. శాల్వతో పూల బొకేతో సత్కరించి, ఆయన పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసం, ఆయన చేపడుతున్న భవిష్యత్ పథకాలు, మరియు ఆధ్యాత్మిక సేవలపై ప్రజల ఆశలను మరింత పెంచిన ఈ సందర్భంగా, బి ఆర్ నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సామాజిక సేవ గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అందుకున్న అల్లిబిల్లి మహేందర్ .

ప్రజా గొంతుక/ఉప్పల్ 29 డిసెంబర్ 2024.



ఉప్పల్ నియోజకవర్గంలోని డివిజన్ నందు చిల్కనగర్ డివిజన్ మాలమహానాడు అధ్యక్షులు,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత ఏషియన్ సాంస్కృతిక ,పరిశోధన, ఆరోగ్య ,యువత శాఖ అమెరికాఆధ్వర్యంలో అలిబిలి మహేందర్ కుగౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డుచేసిన యజమాన్యం మాట్లాడుతూ యువత అనేవాళ్ళు భారతదేశ నిర్మాణంలో ప్రముఖ పాత వాయిస్తున్నారు. అలాంటి యువతను చైతన్య పరుస్తూ అన్ని కార్యక్రమంలో ముందుండి భాగ్యస్వాములు చేయడం ద్వారా ముందు ఉండి నడిపించినందుకు గౌరవడాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో గాని సామాజిక సేవలోచిలుక నగర్ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడుగాగానీ,నిత్యం ప్రజలతో సత్సం సంబంధాలు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యాను. ఈ సందర్భంగా నాకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం నా బాధ్యత మరింత పెరిగినట్టుంది. ఈ అవార్డు ఇవ్వడానికి నన్ను గుర్తించిన సహకరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా డివిజన్లోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కార్పొరేటర్ సీనియర్ జూనియర్ నాయకులు మాల సంఘం సీనియర్ జూనియర్ నాయకులు అభినందనలు తెలియజేశారు

# నల్లగండ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాగొంతుక) :



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల కాలనీ వాసులు పలు సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఆదివారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లగండ్ల కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యే గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డును వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే నల్లగండ్ల కాలనీ లో పర్యటిస్తానని, నల్లగండ్ల హుడా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ గారు జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ, నవీన్, వర్మ ,ప్రభాకర్ రెడ్డి,చంద్ర, కృష్ణ, విజయ్, రమేష్, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థులఆత్మీయసమ్మేళనం

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆహార ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఒకే పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు 40 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాలలో 1983-84 వరకు చదివిన 60 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున మధుర జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పటి గురువులు రాఘవాచారి, సూర్యనారాయణ, సుగుణ, బ్రహ్మం, వరదరాజులను ఆశీర్వదించారు. న్యాయవాది కాంగ్రెస్ నాయకులు కావలి గోవిందు, అనిత ఉపాధ్యాయులు, కురుమూర్తి ఉపాధ్యాయులు, రఘునాథ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దాశేషు గౌడ్, రంగస్వామి, స్వాతి ఫోటో స్టూడియో మేనేజర్, గురువులను శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికి అభినందనలు తెలియజేయడం జరిగింది

ప్రజా గొంతుక/ బోడుప్పల్ 29 డిసెంబర్ 2024.



మేడ్చల్ నియోజకవర్గ బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలోజిల్లా కాంగ్రెస్ యూత్అధ్యక్షులు బొమ్మకు అజయ్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల. ప్రశాంత్,మేడ్చల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ యూత్అధ్యక్షులు కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ పరిధి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అన్ని మండలాల జిల్లాల నియోజకవర్గాల యూత్ అధ్యక్షులు అందరితో త్వరలో ఒక మీటింగ్ అరేంజ్ చేస్తానని దాని ద్వారా మనం కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. రాబోయే తరాలకు మన ఆదర్శం కావాలని వచ్చిన యూత్ అధ్యక్షులు అందరికీ సందేశాన్ని అందించారు ఇంకా కాంగ్రెస్ పార్టీ చేయవలసిన అవసరం ఉందని అన్నారుఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మండల, జిల్లా నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు అందరితో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని శాలువతో సన్మానించి బొకె అందించడం జరిగింది



# ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరించిన విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుక ఛానల్ నూతన క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజికవేత్త జంగిటి విద్యనాథ్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ మీడియా ద్వారా ప్రతి సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్న ప్రజా గొంతుక న్యూస్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఒకప్పుడు సమాచారాన్ని తెలుసుకోవడానికి గంటల కొద్ది వ్యవధి పట్టేదని ఈ సమయంలో డిజిటల్ మీడియా ద్వారా గంటలోపే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తున్నాయని దానికి బచ్చన్నపేట మండలంలో ప్రజా గొంతుక వెబ్ ,యూట్యూబ్ ,ఆన్లైన్ పేపర్ ద్వారా సమాచారాన్ని అందిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్,బీసీ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు, వెంకట్ గౌడ్ ,మహిపాల్ రెడ్డి, రామకృష్ణ ,హరికృష్ణ ,నీలా రమేష్ చేవులరాజేష్ ,అభివర్మ, కర్ణాకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మల్లన్న కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక కొమురవెల్లి/ బచ్చన్నపేట



ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం ఆదివారం తోట బావి వద్ద నుండి ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ కార్యక్రమంలోభువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేత వెంకన్న, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దృష్టి కుంభం నిర్వహించి గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మల సహిత మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో కళ్యాణ వేదిక వద్దకు ఆలయ అర్చకులు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆలయ వర్గాలు, అర్చకులు సమర్పించారు. కళ్యాణం లో స్వామి వారి తరపున పడిగన్న గారి వంశస్థులు అమ్మవార్ల తరపున మహదేవుని వంశస్థులు పీటలపై కూర్చుని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పూజ, అమ్మవారి పూజ తో పాటు జీలకర్ర బెల్లం, మాంగల్యాలకు ప్రత్యేక పూజలు జరిపారు. వారణాసిలోని కాశీ మహాపీఠం నుండి శ్రీమద్ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురు డాక్టర్ మల్లికార్జున విశ్వరాద్య శివాచార్య భగవత్పాదుల పర్యవేక్షణలో మల్లన్న కళ్యాణం జరుగగా ఆయనను మేళ తాళాల మధ్య కళ్యాణ వేదిక పైకి తీసుకురావడం జరిగింది.



స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వేల సంఖ్యలో భక్తులు రాష్ట్రం నలుమూలల నుండి తరలి వచ్చారు. కళ్యాణం అనంతరం గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మల సహిత కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొని భక్తులు తిరుగుపయనమయ్యారు.